ప్రజాశక్తి

సోమవారం 1 ఏప్రిల్ 2024 5 శ్రీ సత్యసాయి





తన రాజీనామా లేఖను చూపుతున్న అత్తార్ చాంద్‌బాషా

టిడిపిలో ఆగని అసమ్మతి రాగం..!

అనంతపురం, గుంతకల్లులో ఆత్మీయ సమావేశాలు

ధర్మవరంలో కూటమినేత జి.సూర్యనారాయణ సమావేశం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో టిక్కెట్టు ఆశించిన భంగపడిన అనంతపురం, గుంతకల్లు టిడిపి నేతలు అసమ్మతిరాగం వినిపిస్తూనే ఉన్నారు. టిడిపి తుది జాబితా విడుదల చేసినప్పటి నుంచి ఈ రెండు నియోజకవర్గాల్లోనూ మాజీ ఎమ్మెల్యేల అనుయాయులు ఆగ్రహావేశాలు ప్రదర్శిస్తూనే ఉన్నారు. టిడిపి కార్యాలయాలను ధ్వంసం చేశారు. అటోఇటో తేల్చుకుంటామంటూ సవాళ్లు విసిరారు. ఇందులో భాగంగా ఆదివారం నాడు రెండు నియోజకవర్గాల్లోనూ ఆత్మీయ సమావేశాలు సైతం నిర్వహించారు. అనంతపురం నగరంలోని కమ్మ భవనంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఆత్మీయ సమావేశం పేరుతో నిర్వహించిన ఈ సమావేశం కాస్త బలప్రదర్శనలాగానే సాగింది. పెద్దఎత్తునే ఆయన అనుయాయులు అక్కడికి చేరుకున్నారు. అయితే ఈ సమావేశంలో ప్రభాకర్ చౌదరి ఒక స్పష్టతనిచ్చారు. తాను పార్టీ వీడబోనని చెప్పారు. అయితే ఏమి చేయాలన్నది అందరితో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. టిడిపి అభ్యర్థి విషయంలో పునరాలోచించాలని ఆయన అనుయాయులు మరికొంత మంది డిమాండ్ చేశారు. అయితే ప్రభాకర్ చౌదరి తాత్కాలికంగా తటస్థంగా ఉండాలన్న నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. ఇదే తరహాలో గుంతకల్లులోనూ మాజీ ఎమ్మెల్యే జితేందర్ గౌడ్ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలోనూ ఆయన కూడా పార్టీని వీడబోనని చెప్పడం గమనార్హం. అయితే తటస్థ వైఖరిని కొంత కాలం తీసుకుంటే బాగుంటుందన్న అభిప్రాయాన్ని అనుయాయులతో వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.

ఇప్పటికే ఇద్దరు అవుట్

జిల్లాలో ఇప్పటికే ఇద్దరు పార్టీని వీడారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాదినేని ఉమామహేశ్వరనాయుడు ముఖ్యమంత్రి సమక్షంలో శనివారం నాడు వైసిపిలో చేరారు. ఇది మరువక ముందే టిడిపికి మరో షాక్ తగులుతోంది. మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా టిడిపికి రాజీనామ చేశారు. సోమవారం నాడు ముఖ్యమంత్రి సమక్షంలో ఆయన వైసిపిలో చేరనున్నారు. ఒకవైపు ఇద్దరు మాజీలు అసంతృప్తితో ఉండగా, మరో ఇద్దరు నాయకులు ఏకంగా పార్టీనే మారారు. ఎన్నికల సమయానికి టిడిపిలో ఇంకెన్ని మార్పులు చేర్పులు జరగనున్నాయో...

ధర్మవరం కమలంలోనూ ఆగని అసమ్మతి

ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గాన్ని పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే జి.సూర్యనారాయణ అభ్యర్థి అని మొదట అనుకున్నారు. ఆయన ప్రచారమూ ప్రారంభించారు. అయితే చివరి నిమిషంలో ఆయన కాకుండా సత్యకుమార్‌కు కేటాయించారు. దీంతో జి.సూర్యనారాయణ అసంతృప్తితో ఉన్నారు. ఆయన స్వతంత్రంగా పోటీ చేస్తారన్న ప్రచారమూ నడుస్తోంది. అయితే కొంత సమయం వేచి చూసి నిర్ణయం తీసుకోవాలన్న యోచనలోనున్నట్టు తెలుస్తోంది.



టిడిపికి అత్తార్ రాం రాం..!

నేడు సిఎం జగన్ సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ అత్తార్ చాంద్ భాషా తెలుగు దేశం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షులు చంద్రబాబుకు పంపారు. సోమవారం కదిరిలో సిఎం జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరనున్నారు. ఈ మేరకు అత్తార్ చాంద్‌బాషా ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గతంలో కదిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి వైసిపి నుండి టీడీపీలో చేరానని, పార్టీలో చేరిన తనకు అన్ని విధాలుగా అవమానాలే తప్ప తగిన గుర్తింపు లభించలేదని అన్నారు. మంత్రి పదవితో పాటు తగిన గుర్తింపును ఇస్తామని చంద్రబాబు అప్పట్లో చెప్పారని, ఆ తరువాత మాట తప్పారనివిమర్శించారు. ముస్లిం మైనార్టీల పట్ల చంద్రబాబుకు చిత్త శుద్ధి లేదని అందుకే టిడిపిలో కొనసాగలేకపోతున్నానని వ్యాఖ్యానించారు. టిడిపిలో మైనార్టీలకు అవమానాలు తప్ప అధికారం లేదనిఆరోపించారు. కదిరి నియోజవర్గంలో ముస్లిం మైనార్టీలు అధికంగా ఉన్నారని, తనకు టికెట్ ఇవ్వకుండా చంద్రబాబు అవమానపరిచారనిఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కదిరి పట్టణంలో చంద్రబాబు ప్రజాగళం పేరుతో పర్యటించారని కనీసం తనకు సమాచారం కూడా ఇవ్వలేదని, ఇఫ్తార్ విందు సమా చారం కూడా తెలియ పరచలేదని వాపోయారు. మైనార్టీలను మోసం చేస్తున్న టిడిపిలో కొనసాగలేకపోతున్నాని అందుకే రాజీనామా చేస్తున్నానని చెప్పారు.

నేడు సిఎం జగన్ సమక్షంలో వైసీపీలోకి అత్తార్..

కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌భాషా ఆదివారం తెలుగుదే శం పార్టీకి రాజీనామా చేశారు. మేమంతా సిద్ధం పేరుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కదిరి పర్యటనకు వస్తుం డగా.. సీఎం సమక్షంలో అత్తార్‌చాంద్‌బాషాతో పాటు ఆయన అనుచరులు సైతం వైసీపీలో చేరనున్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట

ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు జగన్‌కు లేదు

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

ప్రజాశక్తి-కదిరి టౌన్

గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిన జగన్‌కు ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు లేదని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. కందికుంట ఆదివారం పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిపిఎస్ రద్దు, సంపూర్ణ మద్యపాన నిషేధం, జాబ్ క్యాలెండర్, తదితర హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన జగన్ ఏ మొఖం పెట్టుకొని 'మేమంతా సిద్ధం' పేరుతో ఓట్లు అడిగేందుకు వస్తున్నారని నిలదీశారు. పలుమార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపారని మండిపడ్డారు. ఇసుక, మట్టి, ఖనిజ సంపదను దోచేస్తూ వేల కోట్లు సంపాదించారని ఆరోపించారు. నాసిరకం మద్యం విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. రైతులకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా మార్చేశారని విమర్శించారు. హామీలను వంద శాతం అమలు చేశాకే ఓట్లు అడగాలని సూచించారు. ఆయనతో పాటు నాయకులు పవన్‌కుమార్ రెడ్డి, ఖాదర్ బాషా ఉన్నారు.

'కందికుంట' ఎన్నికల ప్రచారం

తలుపుల : మండలంలోని గొల్లపల్లి, రెడ్డిమొల్లపల్లి, గొందిపల్లి, బాలిరెడ్డిగారిపల్లిలో ఆదివారం కదిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో మినీమేనిఫెస్టో, సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆయన వెంట నాయకులు పివి.పవన్ కుమార్ రెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ఎంపి అభ్యర్థి బికె. పార్థసారథి

రాష్ట్రాన్ని లూటీ చేసిన వైసిపి : బికె

ప్రజాశక్తి-హిందూపురం

ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డి సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి, ఐదేళ్లలో రాష్ట్రాన్ని కనీస అభివృద్ధి కూడా చేయలేదని,వైసిపి నేతలు రాష్ట్రాన్ని లూటీ చేశారని టిడిపి ఎంపీ అభ్యర్థి బికె. పార్థసారథి విమర్శించారు. ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 ఎన్నికల్లో జగన్ ఇచ్చిన హామీల్లో 85 శాతం హామీలు నెరవేర్చ లేదన్నారు. మద్యపాన నిషేధం తుంగలో తొక్కాడన్నారు. నాసిరకం మద్యంతో 35 లక్షల మంది అనారోగ్యం పాలయ్యారని, 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. వ్యవసాయ మీటర్ల పేరుతో రూ.15 వేల కోట్లు దోపిడీ చేశారని ఆరోపించారు. సంక్షేమ పథకాల కోసం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సబ్ ప్లాన్ రూ. 1.14.664 కోట్ల నిధులను దారి మళ్లించారన్నారు. భూములు, ఇసుక, గంజాయి, ఎర్ర చందనం తదితర వాటిలో జగన్, అతని ముఠా కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. మడమ తిప్పి మాట మార్చిన జగన్ మోహన్ రెడ్డి జిల్లాకు ఏ ముఖం పెట్టుకుని వచ్చావన్నారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు. ఈ సమావేశంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జగన్ హయాంలో కుమ్మరుల అభ్యున్నతికి కృషి

ఎపి శాలివాహన కుమ్మర కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం

ప్రజాశక్తి-బత్తలపల్లి

సిఎం జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలతో కుమ్మర సామాజిక వర్గం చాలా లబ్ధి పొందిందని, మరోసారి వైసిపిని ఆదరిద్దామని ఎపి శాలివాహన కుమ్మర కార్పొరేషన్ ఛైర్మన్ మండేపూడి పురుషోత్తం కుమ్మర్లకు పిలుపునిచ్చారు. స్థానిక శ్రీకోటిసాయి డిగ్రీ కళాశాలలో ఆదివారం కుమ్మర శాలివాహన డెవలప్మెంట్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథి పురుషోత్తం మాట్లా డుతూ నవరత్నాలు పథకాల వల్ల ఐదేళ్లలో 6.25 లక్షల మంది కుమ్మరులు రూ. 1,680 క్టో లబ్ధి పొందారన్నారు. కుమ్మరుల ఆర్థికాభివృద్ధికి సంక్షేమ పథకాలతో పాటు, 2025లో కుమ్మర్లకు ఎమ్మెల్సీ కేటాయిస్తామని సిఎం జగన్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. జగన్ కృషి వల్లనే కవయిత్రి మొల్లమాంబ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందన్నారు. టిటిడి ఆధ్వర్యంలో మొల్లమాంబ జయంతి డైరీని ముద్రించారన్నారు. శ్రీశైలంలో కుమ్మర అన్నదాన సత్రానికి అదనంగా 50 సెంట్లు, కోటప్పకొండ ఆలయంలో 50 సెంట్ల స్థలాన్ని కేటాయించారన్నారు. అంతకుముందు పురుషోత్తంను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు, ధర్మవరం మున్సిపల్ కౌన్సిలర్ జెసిబి రమణ, జలాలపురం పోతులయ్య, వెంకటరమణ, నాగరాజు, అంజి, రామాంజనే యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎపి శాలివాహన కుమ్మర కార్పొరేషన్ ఛైర్మన్ పురుషోత్తం

విద్య, వైద్యం రెండు కళ్లు

ప్రజాశక్తి-హిందూపురం



ప్రతిభా విద్యార్థినిని అభినందిస్తున్న ఎంఇఒ గంగప్ప

వైద్యరంగంలో దశాబ్ద కాలంగా సేవలు అందిస్తూ, మరొక వైపు రెండు విద్యాసంస్థల్లో నిర్వహించడం అభినందించదగ్గ విషయమని ఉషోదయ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డిని ఎంఇఒ గంగప్ప కొనియాడారు. రూరల్ మడలం చిన్నగుడ్డం పల్లి వద్ద ఉషోదయ విద్యాసంస్థల మొదటి వార్షికోత్సవం వాల్మీకి భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఇఒ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యా విధానంలో నూతనలో పోకడలు విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు అంజన రెడ్డి, ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, అల్ ఆమీన్ పాఠశాల కరస్పాండెంట్ రియాజ్, వేణు విద్యా విహార కరస్పాండెంట్ వేణుగోపాల్, ఏవో అరుణ, నాగరాజారెడ్డి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంప్ ప్రారంభం

ప్రజాశక్తి-హిందూపురం



పరీక్షలు రాస్తున్న స్కౌట్స్ విద్యార్థులు

రూరల్ మండలం పూలకుంట ఉన్నత పాఠశాలలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యాలయం ఆదేశాల మేరకు స్కౌట్స్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే అత్యున్నత పురస్కారం రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంపు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిషనర్ శ్రీనివాసరావు పాల్గొని పతాకా విష్కరణ చేశారు. ఈ టెస్టింగ్ క్యాంపు ఈ నెల 4వ తేదీ వరకూ జరుగుతుందని,ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రాష్ట్ర గవర్నర్ చేత ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేశవమూర్తి, స్కౌట్ సెక్రటరీలు వెంకటరమణప్ప, గిరిధర్, బొమ్మయ్య, రాష్ట్ర పరిశీలకులు నాగరాజు గుప్తా, డీఓసీలు నాగరాజు, లక్ష్మన్న, వివిధ పాఠశాలల స్కౌట్ మాస్టర్లు పాల్గొన్నారు.

'పురం' మున్సిపాలిటీలో నిలిచిన రూ.3 కోట్ల బిల్లులు



మున్సిపల్ కమిషనర్ తో వాదనకు దిగిన గుత్తేదారులు

అకౌంట్స్, ప్రీఆడిట్ అధికారుల నిర్లక్ష్యం

అభివృద్ధి పనుల నిర్వహణపై చేతులెత్తేసిన గుత్తేదారులు...

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న అకౌంట్స్, ప్రీ ఆడిట్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ ఆర్థిక సంవత్సరం గుత్తేదారులు చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు సుమారు రూ.3 కోట్ల వరకు నిలిచి పోయాయి. ఈ విషయం శనివారం రాత్రి తెలుసుకున్న గుత్తేదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో తాము రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలనలో పారదర్శకత తీసుకు రావాలని ప్రభుత్వం సిఎఫ్ఎంఎస్ విధానాన్ని తీసుకువచ్చింది. ఈ విధానమే స్థానిక సంస్థలకు శాపంగా మారింది. ప్రభుత్వ నిధులతో పాటు ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన సాధారణ నిధులకు సంబందించిన ఖాతాలన్నీ సిఎఫ్ఎంఎస్ లోకి వస్తాయి. అంటే నిధులు ఇక్కడ..తాళం ప్రభుత్వం వద్ద అన్న చందంగా ఉంటుంది. చేసిన పనులకు బిల్లులు సకాలంలో మంజూరు కాక పోవడంతో గుత్తేదారులు చేతులెత్తేశారు. దీంతో పురపాలక సంఘాల్లో అత్యవసరమైన చిన్న చిన్న పనులు చేయడానికి సైతం ఎవరు ముందుకు రావడం లేదు. ప్రభుత్వం సైతం దీపావళి ధమాకా అన్న రీతిలో ఎన్నికల సమయంలో గుత్తేదారులకు చెల్లించాల్సిన బిల్లులు మంజూరు చేసింది. దీంతో పనులు చేసి, ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న గుత్తేదారులు తమ కష్టాలు తీరుతాయని ఆశించారు. అయితే హిందూపురం పురపాలక సంఘంలో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసిన గుత్తేదారులకు తీవ్ర నిరాశే మిగిలింది. మున్సిపాల్టీలో ఇంజినీరింగ్, అకౌంటింగ్, ప్రీ ఆడిట్ సెక్షన్ల మధ్య సమన్వయ లోపం కారణంగా పనులు పూర్తి చేసిన గుత్తేదారులు నిండా మునిగారు. గుత్తేదారులకు దాదాపు రూ.3 కోట్ల బిల్లులు రావాల్సి ఉంది. వీటికి సంబంధించిన బిల్లులను ఇంజినీరింగ్ విభాగం అకౌంటింగ్ సెక్షన్‌కు పంపింది. ఆ సెక్షన్ అధికారులు, ప్రీ ఆడిట్ చేసే ఆడిటర్లు పరిశీలించి, సిఎఫ్ఎంఎస్ లోకి అప్‌లోడ్ చేయాలి. అయితే అకౌంటింగ్ సెక్షన్ అధికారులు ఓ గుత్తేదారు పేరుతో ఉన్న బిల్లులను మరో గుత్తేదారు పేరుతో అప్లోడ్ చేశారు. దీంతో వారి బిల్లుల మంజూరు నిలిచిపోయింది. మరో వైపున ముందస్తుగా ఆ బిల్లులను ఆడిటర్లు పరిశీలించి అప్లోడ్ చేయాలి. ముందస్తు ఆడిట్‌కు పది రోజుల క్రితం పంపారు. వాటిని పరిశీలించి, డిజిటల్ సంతకం చేయాల్సిన ఆడిటర్లు రోజులు గడిచిపోతున్నా పట్టించుకోలేదు. అదే పనిగా నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు తెలుస్తోంది. ఇలా జరుగుతున్న సమయంలోనే ఆర్థిక సంవత్సరం ముగుస్తుండటంతో శనివారం సాయంకాలంతో సీఎఫ్ఎంఎస్ సైట్‌ను ఆర్థికశాఖ మూసివేసింది. ఇప్పటికే బిల్లులు అప్లోడ్ అయిన వారికి బిల్లులు జమ అవుతున్నాయి. హిందూపురం పురపాలక సంఘ వ్యాప్తంగా అభివృద్ధి పనులు పూర్తి చేసిన గుత్తేదారులకు మాత్రం బిల్లులు అప్లోడ్ కానందున చెల్లింపులు జరగవు. మళ్లీ ప్రభుత్వం ఎప్పుడు మంజూరు చేస్తుందో తెలియని పరిస్థితి ఉంది. ఈ విషయం తెలిసిన వెంటనే గుత్తేదారులు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి ని కలిసి వారికి జరిగిన అన్యాయం గురించి వాదనకు దిగారు. దీనిపై ఆయన స్పందించి అకౌంట్స్ విభాగం, ప్రీ ఆడిట్ అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. సకాలంలో బిల్లులు పడే విధంగా చర్యలు తీసుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్ హామీ అయితే ఇచ్చారు కాని నిధులు ఇక్కడ ఉన్నా తాళం మాత్రం ప్రభుత్వం వద్ద ఉంది. బిల్లులు అప్‌లోడ్ కాలేదు. బిల్లులు ఎలా మంజూరు చేస్తారో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

నిర్లక్ష్యమా.. కమీషన్ కోసమా..?

గుత్తేదారులు అభివృద్ధి పనులు చేసి అకౌంటింగ్, ప్రీ ఆడిట్ అధికారుల నిర్లక్ష్యం వల్ల నిండా మునిగిపోయారు. గత కమిషనర్ చెక్కులు ఇచ్చి, బిల్లులు మంజూరు చేసే వారని, దీని కోసం పెద్ద ఎత్తున అకౌంటింగ్ సెక్షన్ అధికారులు వసూలు చేసే వారని, ప్రస్తుతం చెక్కులతో బిల్లుల చెల్లింపు లేదని, కేవలం సీఎఫ్ఎంఎస్ విధానంతో మాత్రమే జరుగుతుందని గుత్తేదారులు చెబుతున్నారు. అకౌంటింగ్ సెక్షన్ వారు కమీషన్లు ఇవ్వలేదని నిర్లక్ష్యం వహిస్తున్నారని గుత్తేదారులు ఆరోపించారు. ప్రీ ఆడిట్ అధికారులు అయితే ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. ఇది ఇలా ఉండగా అత్యవసర పనులకు మాత్రం చెక్కులు ఇవ్వొచ్చు. పట్టణంలో నీటి ఎత్తడి తీవ్రంగా ఉంది. ఆ పనులు చేయడానికి గుత్తేదారులు ఎవరు ముందుకు రాక పోవడంతో ఇంజనీరింగ్ అధికారులు ఏమి చేయాలో తెలియక అయోమయంలో పడ్డారు.

'పడమటి వాళ్లే నా ఎమ్మెల్యే టికెట్‌కు అడ్డు'

ధర్మవరం ప్రజలకు అండగా ఉంటా.. కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే 'గోనుగుంట్ల'

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

'మొదటి నుంచి నాకు టికెట్ రాకుండా పడమటి వాళ్లు అడ్డు తగులుతున్నారు.. అధికారం ఉన్నా లేకపోయినా ప్రాణం ఉన్నంత వరకూ ధర్మవరం ప్రజలకు అండగా ఉంటా..' అని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ స్పష్టం చేశారు. పట్టణంలోని తన వ్యక్తిగత కార్యాలయం వద్ద ఆదివారం ఆయన నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా కార్యకర్తలు మాట్లాడుతూ 'మీ వెంటే ఉంటాం.. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినా మీ గెలుపు కోసం పని చేస్తాం' అని ముక్తకంఠంతో తెలిపారు. నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి కేతిరెడ్డిని ఓడించే సత్తా ఒక్క గోనుగుంట్లకే ఉందన్నారు. గోనుగుంట్ల సూర్యనారాయణ మాట్లాడుతూ ధర్మవరంలో ఇంటర్ వరకూ చదువుకున్నా. 1994లోనే ధర్మవరం, పెనుకొండ నియోజకవర్గాల్లో రూ. 1 లక్ష విరాళం ఇవ్వడంతో పాటు టిడిపి గెలుపు కోసం పని చేశా. 2009లో తనకు రావాల్సిన టికెట్‌ను పడమటి నాయకురాలి కారణంగా సిపిఐకి కేటాయించారు. ఆ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా 43వేలకు పైగా ఓట్లు దక్కించుకున్నా. తదుపరి చంద్రబాబు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. 2009 నుంచి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో పది హత్యలు జరిగాయి. ఆ ఐదేళ్లలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేశా. 2014లో భారీ మెజారిటీతో విజయం సాధించి ఐదేళ్లలో నియోజకవర్గాన్ని రూ. 4500 కోట్లతో అన్ని విధాలా అభివృద్ధి చేశా. చేనేతలు, రైతులకు అండగా నిలిచా. ప్రతి గ్రామంలో తారు రోడ్లు వేశాం. ఫ్యాక్షన్‌ను రూపుమాపి శాంతి నెలకొల్పాం. తాను గెలిచాక మొదట్లో వైసిపి నాయకులు ఖాళీ చేశారు. కేతిరెడ్డి మూడేళ్లు పారిపోయి ఆ తర్వాత వచ్చి అమలు కాని హామీలతో 2019లో గెలిచారు. ఈ ఐదేళ్లలో గుడ్ మార్నింగ్ పేరుతో పెద్దఎత్తున భూకబ్జాలకు పాల్పడ్డారని విమర్శించారు. సమావేశంలో నాయకులు డిష్ రాజు, చిగిచెర్ల అరవిందరెడ్డి, తుంపర్తి పరమేశ్, గొట్లూరు చంద్ర, బోడగల గిరిధర్, నబీరసూల్, దున్నా క్రిష్ణ, రాప్తాటి రాము, బెస్త శివ, నారాయణ స్వామియాదవ్, మార్కెట్ రహీం, చిలకం సూర్య నారాయణరెడ్డి, ముదిగుబ్బ నారాయణస్వామి, సాహెబీ, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న గోనుగుంట్ల సూర్యనారాయణ, హాజరైన నాయకులు, కార్యకర్తలు

మైనార్టీలకు అండగా ఉంటాం

ముస్లింల ఆత్మీయ సమావేశంలో పరిటాల శ్రీరామ్

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటామని టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ భరోసా ఇచ్చారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ముస్లిం మైనార్టీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. శ్రీరామ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి ముస్లిం మైనార్టీ కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఎన్‌డిఎ కూటమి నుంచి పోటీ చేస్తున్న సత్యకుమార్‌ను గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, పట్టణంలోని ముస్లింలందరూ సహకరించాలని కోరారు. ఈ నెల 4న సత్యకుమార్ ధర్మవరం వస్తున్నారని స్వాగతం పలకడానికి ముస్లింలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాగూర్‌హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, అత్తార్ రహీంబాషా, రావులచెరువు కుళ్లాయప్ప, ఇర్షాద్ పాల్గొన్నారు.



మైనార్టీల సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

సత్యకుమార్‌ను గెలిపించుకుందాం

ముదిగుబ్బ : స్థానిక వాసవీ కళ్యాణ మండపంలో పరిటాల శ్రీరామ్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కూటమిలో భాగంగా బిజెపి అభ్యర్థిగా సత్యకుమార్ పోటీలో ఉన్నారని, ఆయన వెంట టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు నడిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రమేష్‌బాబు, తుమ్మల మనోహర్, తదితరులు పాల్గొన్నారు

ఎందరు ఏకమైనా వైసిపిదే విజయం

ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంత, శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-కొత్తచెరువు

రాష్ట్రంలో ఎందరు ఏకమైనా వైసిపిదే విజయం అని హిందూపురం ఎంపి, పుట్టపర్తి ఎమ్మెల్యే వైసిపి అభ్యర్థులు బోయ శాంతమ్మ, డి.శ్రీధర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వైసిపి ఆధ్వర్యంలో ఆదివారం అభ్యర్థులు స్థానిక నాగులకణం వద్ద నుంచి వందలాది మందితో బైక్ ర్యాలీగా స్థానిక ఎస్‌ఎల్‌వి ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నారు. సమావేశంలో వారు మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువుల ను హంద్రీనీవా ద్వారా నింపడానికి పనులు జరుగుతున్నాయన్నారు. కొత్త చెరువులో 750 మందికి ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే తమను గెలిపిస్తాయన్నారు. అనంతరం టిడిపి, జనసేన పార్టీల నుంచి 300 మంది వైసిపిలో చేరగా వారికి అభ్యర్థులు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో వేణుగోపాల, నరేష్, ఆకుల శ్రీనివాసులు, పరమేష్, వేణుగోపాల్, జయచంద్ర, సంజీవప్ప, గోపాల్, మారెప్ప, ఆలకుంట పెద్దన్న, సూరి, లక్ష్మన్న, శివారెడ్డి, అంజి, చిరంజీవి, శ్రీనివాసులు, నాగరాజు, సాయి, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి, ఎంపిపి గాయత్రిరెడ్డప్పరెడ్డి, జడ్పిటిసి గంగాదేవి శంకర్, మహాలక్ష్మి, సూరి, అవుటాల రమణారెడ్డి, వాల్మీకి శంకర్, శ్యాంసుందర్ రెడ్డి, నరసింహారెడ్డి, రఘునాథరెడ్డి, సంజీవ రెడ్డి, నారాయణ, భాస్కర్, వెంకట్రాముడు, ఎల్లప్ప, యుగంధర్, విజయ్ పాల్గొన్నారు.

ఓబులదేవరచెరువు : మండలంలోని ఇనుగులూరులో టిడిపికి చెందిన వంద కుటుంబాలు వైసిపిలో చేరగా వారికి ఎమ్మెల్యే డి.శ్రీధర్‌రెడ్డి కండువా వేసి ఆహ్వానించారు. చేరిన వారిలో ఎం.శ్రీనివాసులు, బాలాజీనాయక్, అశోక్, నాగేంద్ర, వెంకటరమణ, చంద్రనాయక్, సోము, బాబునాయక్, రవీంద్ర, వెంకటేష్, వెంకటసుబ్బు, వెంకటనారాయణ, గంగులప్ప, శ్రీనివాసులు, హైదర్‌వలి, గంగప్ప, ప్రభాకర్, కిష్టప్ప, రాజశేఖర్‌రెడ్డి, జి.నరసింహులు, షంషీర్‌బాషా, వీరనారాయణ, అమీర్, మంజునాథ, శేఖర్ ఉన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, జడ్పిటిసి కుర్లి దామోదర్‌రెడ్డి, సర్పంచి చిట్వేలు బాబాఫక్రుద్దీన్, షామీర్‌బాషా, శ్రీనివాసులు, రవీంద్రారెడ్డి, ఆనంద్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థుల సమక్షంలో వైసిపిలో చేరిన నాయకులు

పుట్టపర్తి అర్బన్ : ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న వాలంటీర్లను ఎన్నికల కోడ్ నెపంతో విధులకు దూరంగా పెట్టడం అన్యాయమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాలంటీర్లు లేకపోతే వృద్ధులు, వికలాంగులు సచివాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి నెలకొంటుందన్నారు. సాధారణ కూలీలు, డ్రైవర్లు ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు కాదా అని చంద్రబాబును ప్రశ్నించారు. మాజీ మంత్రి పల్లె శవ రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. సమావేశంలో ఆ పార్టీ పట్టణ కన్వీనర్లు రంగారెడ్డి, గంగాద్రి నాయకులు నర్సారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మాధవరెడ్డి, కౌన్సిలర్ సూర్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే ముస్లిం మైనార్టీలకు న్యాయం : పల్లె

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

ముస్లిం మైనార్టీలకు వైసిపి ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేసిందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి విమర్శించారు. స్థానిక ఐటిఐ కళాశాలలో పల్లె ఆదివారం ముస్లిం మైనార్టీలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ముస్లిం మైనార్టీలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందడానికి టిడిపి ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. కావున ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి అభ్యర్థి పల్లె సింధూరారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో సోమకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ జయచంద్ర, పిట్టా ఓబుల్‌రెడ్డి, సర్పంచి శంకర్‌రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసులు, తుమ్మల మహబూబ్‌బాషా, అబ్దుల్లా, జాకీర్, నిజాం, ఆరిఫ్‌ఖాన్, చాంద్‌బాషా, షబ్బీర్, అంజనప్ప, షాను, షానవాజ్, ఇర్షాద్, అబ్బులు, శివారెడ్డి, పీట్ల సుధాకర్, మీసేవ సుధాకర్, సురేష్, గంటా శ్రీనివాస్, నారపరెడ్డి, సాంబ, అఖిల పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

నల్లమాడ : మండలంలోని కురుమాల గ్రామంలో 20 వైసిపి కుటుంబాలు పల్లె సమక్షంలో టిడిపిలో చేరారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు మెచ్చి పల్లె మీద నమ్మకంతో టిడిపిలో చేరినట్లు తెలిపారు. పల్లె మాట్లాడుతూ కొత్త పాత తేడా లేకుండా అందరికీ పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ టిడిపి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చేరిన వారిలో మాజీ సర్పంచి పెద్ద ఓబులేసు, డీలర్ ఓబుళపతి, భరత్, వెంకటరమణ, కె.మంజుల, నారాయణప్ప, గంగాదేవి, కళావతి, సాలెమ్మ, భాగ్యమ్మ, రమణమ్మ, లక్ష్మీనరసమ్మ, ఎస్.గంగాద్రి, మహబూబ్‌బాషా, పి.శ్రీరాములు, కె.గంగాధర్, ఎస్.లక్ష్మీనారాయణ, ప్రశాంత్‌నాయక్ ఉన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి క్రైమ్ : మండలంలోని రాగెప్పగారిపల్లి, అమగొండపాలెం గ్రామాల్లో పల్లె ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి అభ్యర్థికి పల్లె సింధూరారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మినీ మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. అమగొండ పాలెంలో పలు కుటుంబాలు టిడిపిలో చేరగా వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో ఉప సర్పంచి సాయినాథ్, ఎన్.ప్రసాద్, డి.ప్రసాద్, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు, బొమ్మయ్య, శ్రీరామ్‌రెడ్డి, అంబులెన్స్ రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి 'పల్లె' పరామర్శ

కొత్త చెరువు రూరల్ : టిడిపి కుటుంబ సభ్యులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అన్ని విధాలా అండగా ఉంటామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి భరోసా ఇచ్చారు. మండలంలోని గుంటిపల్లి గ్రామానికి చెందిన లెక్కల పెద్ద సుబ్బన్న అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. పల్లె ఆ గ్రామానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అతడి కుటుంబ సభ్యులను పరామర్శిం చి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పల్లె వెంట నాయకులు సుధాకర్, సాలక్కగారి శ్రీనివాసులు, రామకృష్ణ, వలిపి శ్రీనివాసులు, సురేష్, కార్యకర్తలు ఉన్నారు.

2023 'పది' స్పాట్ రెమ్యునరేషన్ చెల్లించాలి : యుటిఎఫ్

పెనుకొండ : 2023 ఎస్‌ఎస్‌సి స్పాట్ వాల్యుయేషన్ రెమ్యునరేషన్‌ను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయచంద్రారెడ్డి, ఎం.సుధాకర్ ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గతేడాదికి సంబంధించి మొత్తం రూ. 84 లక్షలకు గానూ రూ. 75 లక్షలు చెల్లించామని, బకాయి ఉన్న రూ. 9 లక్షలను నిధులు విడుదల కాగానే చెల్లిస్తామని విద్యాశాఖ అధికారులు తెలిపిన ట్లు వారు పేర్కొన్నారు. ఏడాదైనా ప్రభుత్వం రెమ్యునరేషన్ చెల్లించకపోవడం సమంజసం కాదాని, ఇకనైనా ప్రభుత్వం, విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బకాయి రెమ్యూనరేషన్‌ను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

జీవకోటి మనుగడకు నీరు మూలాధారం : జెవివి

పెనుకొండ : జీవకోటి మనుగడకు త్రివిధ మూలాధారాలలో నీరు రెండవది అని జెవివి నాయకులు పేర్కొన్నారు. ప్రపంచ జల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం జెవివి పెనుకొండ జోన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 'శాంతి కోసం నీరు–జలకళ జీవకోటికి తళతళలు–మానవాళికి మిలమిలలు' కరపత్రాలను విడుదల చేసి ప్రజలకు పంపిణీ చేశారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా నీటి ప్రాముఖ్యతను గుర్తించి నీటిని, పర్యావర ణాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి హరి, జోన్ అధ్యక్షులు నబి, జోన్ ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్, జోన్ సభ్యులు రమేష్, ఎల్లియాజ్, హాజి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు

పుట్టపర్తి రూరల్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు మమ్మురంగా తనిఖీలు చేపట్టారు. కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో పాటు స్థానిక పోలీసులు అన్ని మండల కేంద్రాల్లో వాహనాలను తనిఖీలు చేశారు. సరిహద్దు చెక్‌పోస్టుల్లో సోదాలు చేశారు. రహదారులు, ప్రధాన కూడళ్లలో బస్సులు, లారీలు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలను ఆపి తనిఖీ చేశారు. సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు, నగలు, ఇతరత్రా సొత్తులపై నిఘా వేశారు. రూ. 50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు.

రామాలయం నిర్మాణానికి విరాళం

పుట్టపర్తి రూరల్ : మండలంలోని సుబ్బరాయనపల్లి గ్రామంలో నిర్మిస్తున్న రామాలయానికి అదే గ్రామానికి చెందిన పాములపాటి మనోహర్ ఆదివారం ఆయన తల్లిదండ్రుల పేరు మీద రూ. 50 వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సైనికుడు మహానంద, మేకల నరసింహులు, భయప రెడ్డి, శంకరప్ప, రాజప్ప, కేశవ, జయచంద్ర, వీరేష్, జయరామిరెడ్డి, చౌడప్ప, గోపాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నేడు టిడిపి అభ్యర్థి ప్రచారం

గుడిబండ : మడకశిర నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ సోమవారం మండలంలో ఎన్నికల ప్రచారం చేస్తారని సీనియర్ నాయకులు సుధాకర్ తెలిపారు. ఉదయం సింగేపల్లి గ్రామ పాతప్పగుడిలో పూజలు నిర్వహించి, అనంతరం ఎస్‌ఆర్ హట్టి, మోపురుగుండు, కెజిఎన్ పాలెం, మధ్యాహ్నం భోజనం తర్వాత గుడిబండ, సాయంత్రం చిగతుర్పి గ్రామంలో ప్రచారం చేస్తారని తెలిపారు. మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిస్తున్న శ్రీవారు

అశ్వవాహనంపై శ్రీవారి దర్శనం

కదిరి టౌన్ : బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 8 గంటల సమయంలో ఆలయం వెలుపల ఉన్న మండపంలో ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి దంపతులు శ్రీవారి అలకోత్సవం నిర్వహించారు. అనంతరం శ్రీవారు తిరుమాడ వీధుల్లో విద్యుత్ కాంతుల మధ్య అశ్వ వాహనంపై విహరించారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన గండి ఉద్గావి భీమాచార్యులు, కుమారులు గండి జయసింహా, గండి విజయసింహా వ్యవహరించారు.

పేదలకు సేవ చేయడంలో సంతృప్తి

ధర్మవరం టౌన్ : పేదలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉందని లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గూడూరు మోహన్‌దాస్, రాజగోపాల్ పేర్కొన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్యస్పందన లభించింది. శిబిరంలో 57 మందికి కంటి డాక్టర్ నాగేంద్ర పరీక్షలు నిర్వహించగా, అందులో 32 మందిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు తెలిపారు. శిబిరంలో లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు వెంకటస్వామి, పల్లెం వేణుగోపాల్, కోశాధికారి వేణుగోపాలాచార్యులు, సభ్యులు గోసే రాధాకృష్ణ, ఉట్టి శివప్రసాద్, ముక్తాపురం కృష్ణ, రమేశ్, నాగేంద్ర పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలను తిప్పి కొట్టండి : ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి-పెనుకొండ

సోషల్ మీడియాలో ఎల్లో మీడియా అసత్య ప్రచారాలను తిప్పికొట్టండని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెవి.ఉషశ్రీచరణ్ సూచించారు. పట్టణంలోని తన వ్యక్తిగత కార్యాలయంలో ఆదివారం ఆమె నియోజక వర్గ వైసిపి సోషల్ మీడియా సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఉష మాట్లాడుతూ వైసిపి గెలుపే లక్ష్యంగా పని చేస్తూ మళ్లీ జగన సిఎం చేసుకుందామన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న సిఎం జగన్‌పై పచ్చ మీడియా అసత్య ప్రచారం చేస్తోందన్నారు. వాటిని వైసిపి సోషల్ మీడియా వేదికగా తిప్పికొట్టి రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఆమెతో పాటు చరణ్‌రెడ్డి ఉన్నారు.

వైసిపితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. ఆమె నగర పంచా యతీ పరిధిలోని 8వ వార్డులో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ముందుగా ఆమెకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు సునీల్, జయశంకర్‌రెడ్డి, కౌన్సిలర్ ఫర్జియాబాను, సుధాకర్‌రెడ్డి, రఘునాథ రెడ్డి, గణేష్, బోయ బాబు, శ్రీరాములు, సద్దాం, కిష్ట, యాసిన్, శేషాద్రి, భాస్కర్‌నాయక్, నాయకులు ఫరీద్, ఆంజనేయులు, కొండలరాయుడు, నాయుడు, నారాయణస్వామి, వజ్రం వెంకటేష్, మూర్తి, సిగ్బతుల్లా, నిషార్, జాఫర్, చండా నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉషశ్రీచరణ్

టిడిపి నుంచి వైసిపిలో చేరిక

రొద్దం : మండలంలోని కలిపి పంచాయతీకి చెందిన పది టిడిపి కుటుంబాలు వైసిపిలో చేరాయి. వారికి ఉషశ్రీచరణ్ వైసిపి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఎన్నికల్లో వైసిపి గెలుపు కోసం పాటుపడదామని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ శివరాజు, నాయకులు సి.నారాయణరెడ్డి, కుర్లపల్లి లక్ష్మినారాయణరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రంలో అన్ని స్థానాల్లో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పోటీ

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుందరరామరాజు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఎపిలో ప్రత్యామ్నాయ శక్తిగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ(ఎఐఎఫ్‌బి) ఉంటుందని, రాష్ట్రంలో అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివి.సుందరరామరాజు తెలిపారు. పట్టణం లోని శ్రీసాయి ఆరామంలో ఆదివారం పార్టీ ఎన్నికల జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం మోడీ కాళ్ల దగ్గర పడి బిజెపికి వత్తాసు పలుకుతున్న వైసిపితో పాటు టిడిపి, జనసేన కూటమి అభ్యర్థులను రాష్ట్ర వ్యాప్తంగా చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. 1939లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఎఐఎఫ్‌బి రాష్ట్రంలోని 175 ఎమ్మెల్యే, 25 ఎంపి స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. మోడీ కాషాయీకరణ, కార్పొరేటీకరణ ముసుగులో ప్రభుత్వ వ్యవస్థలను సర్వనాశనం చేస్తున్నారన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతో ప్రజల మధ్య విచ్ఛిన్నం, బేధాభిప్రాయాలు సృష్టిస్తూ, అభివృద్ధికి ఆటంకంగా మారారని దుయ్యబట్టారు. ధర్మవరం అభ్యర్థిగా మినుమామిడి విష్ణునారాయణ, పుట్టపర్తి అభ్యర్థిగా గోగుల వెంకటరమణ బరిలో ఉంటారని ప్రజలు సింహం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, జిల్లా అధ్యక్షులు రమణ, ప్రధాన కార్యదర్శి విష్ణు నారాయణ, పృథ్వీ, సుబ్బమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

సిఎం జగన్ రాయలసీమ ద్రోహి

పెనుకొండ టిడిపి అభ్యర్థి సవితమ్మ

ప్రజాశక్తి-గోరంట్ల

సిఎం జగన్ రాయలసీమ ద్రోహి అని పెనుకొండ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ విమర్శించారు. ఆమె ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఐదేళ్లలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఏమి చేశారని జగన్ పర్యటన చేపట్టారని ప్రశ్నించారు. కియా అనుబంధ సంస్థలు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయేలా చేసిన అభివృద్ధి నిరోధకుడు అన్నారు. ప్రజలకు మరోమారు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి జిల్లా పర్యటన చేస్తున్నారన్నారు. వైఎస్ హయాంలో జగన్ లేపాక్షి హబ్ పేరుతో రైతుల నుంచి వేలాది ఎకరాలు తక్కువ ధరకు లాక్కుని నేటికీ ఒక్క పరిశ్రమ కూడా స్థాపించలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, కాలువల నిర్మాణం జరగలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అత్యధిక స్థానాల్లో విజయం సాధించి అధికారం చేపట్టబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఆమెతో పాటు మండల కన్వీనర్ సోమశేఖర్, నాయకులు సుధాకర్‌రెడ్డి, నీలకంఠారెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాలకృష్ణచౌదరి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

బిసిల పార్టీ టిడిపి : సునీల్ కుమార్

ప్రజాశక్తి-మడకశిర

బిసిలకు రాజ్యాధికారం ఇచ్చింది టిడిపినే అని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ తెలిపారు. అమరాపురంలో ఆదివారం నిర్వహించిన 'జయహో బిసి' సదస్సులో ఆయన మాట్లాడుతూ బిసిలు అంటే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కాదు.. దేశానికే బ్యాక్ బోన్ అన్నారు. వైసిపి పాలనలో బిసిలను అనగదొక్కారని, 300 మందికి పైగా హత్య చేశారన్నారు. బిసి సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే బిసిలకు 50 ఏళ్లకే పింఛను, పింఛను మొత్తం రూ. 4వేలకు పెంచుతామన్నారు. బిసిల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. సబ్ ప్లాన్ నిధులు బిసిలకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో విఎం.పాండు రంగప్ప, వీరకేతరాయ, ఉగ్ర నరసింహప్ప, నరసింహమూర్తి, కృష్ణమూర్తి, పాల్గొన్నారు.



జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్న సునీల్‌కుమార్

వైసిపి నాయకుల ప్రచారం

కదిరి అర్బన్ : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్.మక్బుల్‌కు మద్దతుగా పట్టణంలోని 31వ వార్డు కౌన్సిలర్ వలి ఆధ్వర్యంలో ఆదివారం వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు వాలంటీర్ల సేవలకు అడ్డుకట్ట వేయాలని చూస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు పేదలకు అందకుండా చేయాలని చూస్తున్న కూటమి అభ్యర్థులను ఓడించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు కిన్నెర కళ్యాణ్, షాను, నౌషద్, బండారు మురళి, ఓం ప్రకాష్, మోపురి రాంప్రసాద్, బొగ్గుల రవి, సలీం, పూలమండి రవి, కుంట్లపల్లి లక్ష్మీనారాయణ, శీన, సిద్ధప్ప, నాగార్జున, ఇబ్రహీం, ఈశ్వర్‌రెడ్డి, మహబూబ్ బేగ్, గంగాధర్, రమణనాయక్, నరసింహులు పాల్గొన్నారు.



కదిరిలో ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

తలుపుల మండలంలోని లక్కసముద్రం గ్రామపంచాయతీ బాలిరెడ్డిగారిపల్లికి చెందిన టిడిపి నాయకుడు శివ ఆదివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాస రెడ్డి, కుర్లి శివారెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. శివకు ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్.మక్బూల్ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి టిడిపిలో పని చేసినా గుర్తింపు దక్కలేదన్నాడు. సిఎం జగన్ ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితుడినై వైసిపిలో చేరానని తెలిపారు. ఎన్నికల్లో మక్బూల్ గెలుపు కోసం పని చేస్తానని తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

ఓబుళదేవరచెరువు : స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో కొత్తపల్లి బాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఎంపిపి పర్వీన్‌బాను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వేసవి దృష్ట్యా పాదచారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచి గోవిందు, విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ ఫక్రుద్దీన్, నిజాం, జయన్న, భారతి సిమెంట్ రఫీక్, ఆరీఫ్‌ఖాన్ పాల్గొన్నారు.

ఇళ్లల్లోకి చొరబడిన అడవి పిల్లి.. ఇద్దరికి గాయాలు

బత్తలపల్లి : అడవిలో ఉండాల్సిన జంతువులు ఆహారం, నీటి సమస్యతో జనావాసాల్లోకి చొరబడు తున్నాయి. మండలంలోని డి.చెర్లోపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం అడవి పిల్లి ఉన్నఫళంగా ఇళ్లల్లోకి చొరబడి ఇద్దరిని తీవ్రంగా గాయపరిచింది. అనంతరం గ్రామస్తులు అడవి పిల్లిని చంపేశారు. వివరాలు.. డి.చెర్లోపల్లి గ్రామంలో ఆదివారం చల్లా పెద్దన్న ఉదయాన్నే తన ఇంట్లో పూజ చేస్తుండగా ఉన్నఫళంగా అడవి పిల్లి ఇంట్లోకి ప్రవేశించి పెద్దన్న ముఖంపై గాయపరిచింది. అనంతరం పక్కనే ఉన్న చల్లా శ్యామలమ్మ ఇంట్లోకి చొరబడి ఆమెను గాయపరిచింది. గ్రామస్తులు వెంబడించి అడవి పిల్లిని చంపేశారు. గాయపడ్డ వారిని ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు.

నేడు కదిరికి సిఎం జగన్ రాక

కదిరి అర్బన్ : కదిరిలో సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటన వివరాలను ఆదివారం పట్టణంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్.మక్బూల్ అహ్మద్ వెల్లడించారు. జగన్ అనంతపురం నుంచి రోడ్డు మార్గాన బయల్దేరుతారు. మధ్యాహ్నం 3:30 గంటలకు మండలంలోని పట్నం గ్రామం వద్ద వైసిపి శ్రేణులు ఘనస్వాగతం పలుకుతారు. 4 గంటలకు కదిరికి చేరుకుంటారు. పట్టణంలోని సైదాపురం ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి పివిఆర్ గ్రాండ్ వరకూ జగన్‌తో పాటు బిఎస్ మక్బూల్, ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ రోడ్డు షో ప్రారంభమవుతుంది. తదుపరి పివిఆర్ గ్రాండ్‌లో ఇఫ్తార్ విందు, మైనారిటీలతో ఆత్మీయ పలకరింపు సమావేశంలో పాల్గొంటారు.

రోడ్ షో జయప్రదం చేయండి

ముదిగుబ్బ : సిఎం జగన్ సోమవారం మలకవేముల క్రాస్‌లో చేపట్టనున్న రోడ్ షోను విజయవంతం చేయాలని వైసిపి నాయకులు ఇందుకూరు నారాయణరెడ్డి, జడ్పిటిసి తిరుమల సేవేనాయక్, మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి, విజయ్‌భాస్కర్, సర్పంచి చంద్రాయుడు, శ్రావణ్‌కుమార్, రామాంజనేయులు కోరారు.

టిడిపి నేత మృతికి 'గుండుమల' నివాళి

మడకశిర : మండలంలోని చందకచర్ల పంచాయతీ మరువపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు, యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటాద్రి తండ్రి దాసప్ప(106) ఆదివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి ఆ గ్రామం వెళ్లి దాసప్ప మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, కల్లుమర్రి సర్పంచి నాగరాజు, రామకృష్ణప్ప, నరసింహారెడ్డి, కిష్టప్ప ఉన్నారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసరాలు వితరణ

మడకశిర : పట్టణంలోని పెనుకొండ రోడ్డులో ఉన్న తులసీదామ వృద్ధాశ్రమానికి ఆదివారం అనంతపురం నగరానికి చెందిన ముక్కోటి అంబిక సేవా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లావణ్య మాధురి పుట్టినరోజు సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. దంపెట్ల శివ, ఆయన సతీమణి లావణ్య మాధురి వృద్ధాశ్రమం నిర్వాహకుడు తిమ్మప్పను అభినందించారు.

వాట్సప్ గ్రూపులకు అడ్మిన్‌దే బాధ్యత

నంబులపూలకుంట : సోషల్ మీడియాలో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీధర్ హెచ్చరిం చారు. వాట్సప్ గ్రూపుల్లో సభ్యులు రాజకీయ నాయకులపై అసభ్యకర, వ్యక్తిగత పోస్టులు పెడితే వాట్సప్ గ్రూప్ అడ్మిన్‌దే బాధ్యత అన్నారు. గ్రూపులో అనవసర మెసేజ్‌లు, కామెంట్స్ పెటే వారిని గ్రూపు నుంచి తొలగించాలన్నారు. వివాదస్పద పోస్టులు, వర్గపోరు, వివాదాలకు దారి తీసే కామెంట్స్, మనోభావాలు దెబ్బతినేలా చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

నవోదయ ఫలితాలు విడుదల

లేపాక్షి : స్థానిక నవోదయ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన పరీక్ష ఫలితాలను ఆదివారం విడుదల చేసినట్లు ప్రిన్సిపల్ నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. గత జనవరి 20వ తేదీ నిర్వహించిన ప్రవేశపరీక్షకు మొత్తం 8,857 మందికి గానూ 4,871 మంది హాజరయ్యారని, అర్హత సాధించి 79 మందికి సీట్లు కేటాయించినట్లు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: PUTTAPARTHY
O.S.No: 75 /2022

Between:
1.Jampala Anjinamma and others ...**Plaintiffs**
AND
1.Jampala Rangamma and others ...**Defendants**

SUMMONS TO DEFENDANTS NO:1,4 & 5

TO
DI:Jampala Rangamma, W/o Narayanappa, D/o Jampala Venkateshu, aged about 70 years, Hindu, house wife, Residence of Chitravathi road, Puttaparthy.
D4: Jampala Srilakshmi D/o Late Jampala Venkataramudu, aged about 38 years, Hindu, House Wife, RIO D/o 3/96 Comfort Appartment ,4th Floor, Ram Nagar, Anantapur Town.
D5:Jampala Uma D/o Late Jampala Venkataramudu, aged about 36 years Hindu, House Wife, R/O D/o 3/96 Comfort Appartment ,4th Floor,Ram Nagar, Anantapur Town.

Where as the plaintiffs as filed the Original Suit No: 75/2022 for Partition and separate possession against you and you are hered by summoned to appear before this Hon'ble court in person or by a pleader on 19-4-2024 at 10:30 Am to answer the same. failing which the matter will be deposed off exparty.

Hearing date: 19-4-2022
(BY ORDER OF THE COURT)
ADDRESS OF SERVICE OF PLAINTIFF
N.Sreenivasulu
Advocate, Puttaparthy